క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే కైలే ఎన్నికల ప్రచారం

పమిడిముక్కల: మండలంలోని కూడేరు, ఐనపూరు, లంకపల్లి, నమ్మితాలగుంట, శ్రీరంగపురం, చోరగుడి, అలీనఖీపాలెం గ్రామాల్లో సోమవారం జరిగే ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తెలిపారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

భారీ అన్నసమారాధన



గుడివాడ టౌన్: స్థానిక కఠారి వారి వీధిలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయం వద్ద ఆదివారం భారీ అన్నసమారాధన జరిగింది. శ్రీరామనవమి పర్వదినం ఘనంగా నిర్వహించిన సందర్భంగా శాంతి నిమిత్తం భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు పెరుమాళ్ల శ్రీధర్, నేరెళ్ల సుబ్రహ్మణ్యం, సామి రామ్మోహనరావు, శివ, సంపత్, రవ్వా కొండలు, కేశవరావు, ఎస్వీ నారాయణ, శ్రీనివాస్, కె. మల్లికార్జునరావు, సీహెచ్ రాధాకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డి నేడు కైకలూరు రాక

కైకలూరు: రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్, పార్టీ యువజన అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిమిత్తం సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు కైకలూరు రానున్నట్టు వైఎస్సార్ సీపీ కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఉదయం ఏలూరురోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా తాలూకా సెంటర్ సీతారామ ఫంక్షన్‌హాల్ వరకు వెళతారని, అనంతరం సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ట్రాక్టర్‌ను డ్రైవ్ చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలం పెంజెంద్రలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఒక రైతు కోరిక మేరకు తాను కొనుగోలు చేసిన కొత్త ట్రాక్టర్‌ను గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) డ్రైవ్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బలుసు జితేంద్ర, శ్రీసంధ్య దంపతులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత అంబేడ్కర్ మృతి తీరని లోటు

కైకలూరు: వైఎస్సార్ సీపీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన ఆలపాడు శివారు సోమేశ్వరం కాలనీకి చెందిన పెనుమాల అంబేడ్కర్ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కుమారుడు దూలం వినయ్, ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. ఇటీవల గుండెపోటుతో అంబేడ్కర్ మృతి చెందారు. స్వగ్రామంలో సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ ఎప్పుడు ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు గంగుల అశోక్, జయమంగళ కాసులు, విజయ్‌బాబు, సలాది నగేష్, సుందర రాంబాబు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



పామర్రు: విజయవాడకు చెందిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో స్థానిక విజయవాడ రోడ్డులోని బొమ్మారెడ్డి సీతారెడ్డి కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 250 మందికి పైగా రోగులు వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని సేవలను అందించారన్నారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ మధు కృష్ణ, మెదడు, నరాల వైద్య నిపుణులు డాక్టర్ పిబి ప్రశాంత్‌బాబు, కీళ్ల వాత వైద్య నిపుణులు డాక్టర్ జి మమత, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ కె.భరత్ చంద్ర, శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ టీ కార్తీక్, జనరల్ మెడిసిన్ డాక్టర్ లక్ష్మీ సింధూర, గుండె వైద్య నిపుణులు డాక్టర్ అమరకాంత రాజ్ పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు.

అన్ని వర్గాలకు మంచి జరిగేలా జగన్ మేనిఫెస్టో



అభిమానుల ర్యాలీలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: పేదల కష్టాలను తీర్చడంతో పాటు అన్ని వర్గాలకు మంచి జరిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో ఉందని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం ఆయన ఉలవలపూడి, వేమవరం, నాగవరం, గుడ్లవల్లేరులో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసం చేయకుండా చేసేవి మాత్రమే జగన్ మేనిఫెస్టోలో పెట్టారన్నారు. గత మేనిఫెస్టోలో 99శాతం హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. పేద వర్గాల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా పథకాలు ఉన్నాయన్నారు. లంచాలు, వివక్ష లేకుండా డీబీటీ ద్వారా నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. బాబు మాటలను నమ్మే పరిస్థితిలో జనం లేరన్నారు. సీఎం జగన్ ప్రతి హామీని నిలబెట్టుకున్నారని చెప్పారు. ఆయనకు ప్రజానీకం పూలమాలలతో స్వాగతం పలికారు. అభివాదాలు చేస్తున్న ఆయనకు మహిళలు అడుగడుగునా హారతులతో స్వాగతించారు. ప్రజలు ఆయన్ను స్వాగతిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఆలయాల్లో పూజలు చేసిన ఆయన మసీదులు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, నాయకులు పాలడుగు రాంప్రసాద్, గిరి బాబాయ్, కేజే విక్టర్ పాల్, కసుకుర్తి బాబ్జి, సూరపనేని కల్యాణ్, కొత్తూరి లక్ష్మీనారాయణ, దుగ్గిరాల శేషుబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగం జాన్‌బెన్నీ, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, మండల బూత్ కన్వీనర్ కోటప్రోలు నాగు, కొండలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి, ఎంపీటీసీ సభ్యులు స్వర్ణకుమారి, వైదేహి, నాయకులు బలుసు జితేంద్ర, శ్రీసంధ్య, మన్నెం చంటి, అబ్దుల్ రహీం, వేణు, వెంకన్న పాల్గొన్నారు.



కొడాలి నానికి గజమాల వేసి ఆహ్వానిస్తున్న ముస్లింలు

వైఎస్సార్ సీపీ ప్రచారం ముమ్మరం

పామర్రు: సార్వత్రిక ఎన్నికలసమయం దగ్గర పడటంతో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని జమీదగ్గుమిల్లిలోఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి కైలే హేమ లీనా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పేదలు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కూనపరెడ్డి స్వరూపరాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులు అంజిబాబు, వినాయకరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

కంచర్లవానిపురంలో..

పామర్రు గ్రామ పరిధిలోని కంచర్లవానిపురంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు కైలే జగదీష్, ఆయన సతీమణి కైలే అమృత కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావు, పామర్ర ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, నాయకులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జమీదగ్గుమిల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి హేమ లీనా

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం

కలిదిండి: సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు శ్రీ అనుపమ కోరారు. కలిదిండి మండలం కాళ్లపాలెం పంచాయతీ పరిధిలో చింతలమోరులో ఆదివారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅనుపమ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలుచేసి, దానిని కొనసాగిస్తూ మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తూ సీఎం విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. అభివద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు సాగాలన్నా, పేదలకు న్యాయం జరగాలన్నా రెండోసారి జగనన్నను సీఎంగా చేసుకోవాలన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి డీఎన్నార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

సుబ్బారాయుడి సేవలో భక్తులు



ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఉదయానికే చేరుకున్న భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. స్వామి వారి పుట్టలోపాలు పోసేందుకు, పాల పొంగళ్ల శాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారుచేసేందుకు అధిక సమయం వేచి ఉండాల్సి వచ్చింది. స్వామిని దర్శించుకున్న అనంతరం నాగబంధాల వద్ద పూజలు చేశారు. ఏర్పాట్లను ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గూడూరు: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను డీటీసీ డీఎస్పీ రమేష్ బాబు ఆదివారం తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఆయా పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. పెడన సీఐ నాగేంద్ర ప్రసాద్, ఎస్ఐ వీర్రాజు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే నాయకులను గెలిపించండి



ముదినేపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న దూలం స్వాతి, నాయకులు



భుజబలపట్నంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి

ముదినేపల్లి రూరల్: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక నాయకులనే గెలిపించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ ఓటర్లను కోరారు. ముదినేపల్లిలో ఆదివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిలిస్తే పలికే, అందుబాటులో ఉండే దూలం నాగేశ్వరరావు, కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్‌ను ఎమ్మెల్యే, ఎంపీగా గెలిపిస్తేనే నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రచారంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కై కమ్మ, ఎంపీటీసీ సభ్యులు మరీదు నాగయ్య, జంపన కోటయ్య పాల్గొన్నారు.

లోకుమూడిలో..

మండవల్లి: మండలంలోని లోకుమూడి సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చిన్న కోడలు స్వాతి ఆదివారం వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

కైకలూరు: ప్రజలకు మంచి చేసిన నాయకులకు అమూల్యమైన ఓట్లు వేసి విజయం అందించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి వీరాకుమారి చెప్పారు. భుజబలపట్నం, చటాకాయి గ్రామాల్లో ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు డీఎన్నార్, కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ గురజాల రామతులశి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉచ్చుల రాజు, ఎంపీటీసీ సభ్యుడు సూర్యనారాయణరాజు, కో ఆప్షన్ సభ్యులు శ్యామ్‌సుందర్, గుర్రాజు, రవిరాజు, వేణు, రామారావు, నాగు, విమల్, పెద్దిరాజు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళుతున్న నాని.. వర్గపోరుతో టీడీపీ సతమతం

నామినేషన్ల ఘట్టంతోనే తేలిపోయిన గెలుపోటములు

గుడివాడ నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు నామినేషన్ల ఘట్టానికి ముందే డీలా పడ్డాయి. అధిపత్య పోరు, వర్గాల మధ్య అంతరం, టీడీపీ అభ్యర్థికి ప్రతికూల పరిస్థితులతో ఆ పార్టీ భవితవ్యం అర్థమైపోయింది. అసెంబ్లీ బరిలో ప్రధాన ప్రత్యర్థులైన వైఎస్సార్ సీపీ, టీడీపీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమంతో ఆ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ప్రచారంలో దూసుకుపోతున్నారు. టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము సొంత పార్టీలో కుమ్ములాటలు, సహకరించని కేడర్‌తో ప్రచారంలో వెనుకబడ్డారు.

గుడివాడరూరల్: గుడివాడ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం పూర్తయింది. క్షేత్రస్థాయిలో గెలుపోటములు ఎవరి సొంతం అనేది స్పష్టమైంది. నియోజకవర్గంలో గత ఎన్నికల కంటే భిన్నమైన పరిస్థితులున్నాయి. గడిచిన 58 నెలల్లో ప్రజలకు అందించిన సంక్షేమం, చేసిన సామాజిక అభివృద్ధే అజెండాతో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారంలో దూసుకెళుతున్నారు. గుడివాడ పట్టణం, గుడ్లవల్లేరు, నందివాడ మండలాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారానికి స్వచ్ఛందంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలుకుతున్నారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ ఎమ్మెల్యే కొడాలి నాని స్వయంగా వెళ్లి ఓటర్లను కలుసుకుని గుడివాడ నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఆయన ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గిరా గిరా తిరుగుతుంది ఫ్యానూ.. అంటూ పార్టీ శ్రేణులే కాక.. ప్రజలు సైతం స్వచ్ఛందంగా మద్దతుగా బయటకు వస్తుండటంతో ఆ పార్టీ కేడర్‌లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను స్వాగతిస్తూ అనేకమంది వైఎస్సార్ సీపీలో చేరుతుండటంతో ఆ పార్టీ క్యాడర్‌లో జోష్ మరింత పెరిగింది. ఈ నెల 25వ తేదీన గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నిర్వహించిన నామినేషన్ పర్వం సూపర్ సక్సెస్ కావడంతో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ నామినేషన్‌కు గుడివాడ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 25 వేల మందికిపైగా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే ఆ పార్టీకి, ఎమ్మెల్యే కొడాలి నానికి ప్రజల్లో ఉన్న ఆదరణ అర్థమవుతుందని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. మరో వైపు ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రామ్‌ప్రసాద్, వల్లూరిపల్లి సుధాకర్ తదితరులు కొడాలి నానికి వెనకుండి పార్టీ నేతల మధ్య సమన్వయం చేసుకుంటూ ప్రతిపక్ష పార్టీకి చెందిన పలువురి వైఎస్సార్ సీపీలో చేర్చుకుంటూ ఎమ్మెల్యే కొడాలి నాని విజయం సాధించేందుకు బ్యాక్ బోన్‌గా పని చేస్తున్నారు.

టీడీపీకి ప్రజాస్పందన కరువు

గుడివాడ నియోజకవర్గంలో టీడీపీ ఆదిలోనే డీలా పడిపోయింది. ఆ పార్టీలోని నేతల మధ్య కుమ్ములాటలు, అంతర్గత ఆధిపత్య పోరులో సతమతమవుతోంది. ఎన్నికల ప్రచారానికి వెళ్లినా ప్రజల్లో టీడీపీపై పలుచోట్ల విముఖత చూపుతుండటం, మరికొన్ని చోట్ల కనీసం ప్రజాస్పందన లేకపోవడంతో సైకిల్ కిర్రు... కిర్రు మంటూ ముందుకు సాగుతోందని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. టీడీపీ అధిష్టానం సీటును ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాముకు ఇవ్వడంతో గుడివాడ టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పైకి మాత్రం దగ్గరగా ఉన్నా అంతర్గతంగా రగిలిపోతున్నారని పలువురు రావి వర్గానికి చెందిన టీడీపీ నేతలే బాహాటంగానే చెబుతున్నారు. ఇటీవల రాము పక్కన ఉండగానే బేతవోలు ఎన్నికల ప్రచారంలో రానున్న ఎన్నికల్లో వెనిగండ్ల రామును ఓడిస్తానని ప్రజల ముందే చెప్పడంతో రాముతో పాటు టీడీపీ నాయకులు అవాక్కయ్యారు. అదేవిధంగా పొత్తులో భాగంగా బీజేపీ, జనసేన నేతలను ఒకరిద్దరు మినహా మిగిలిన వారికి రాము వర్గం ప్రాధాన్యం ఇవ్వడం లేదని, ఎస్సీలను కనీసం పట్టించుకోవడం లేదనే ఆరోపణ ఉంది. దీంతో నందివాడ, గుడివాడరూరల్ మండలాల్లో రావి, రాము వర్గాలు ఒకరి మీద మరొకరు కత్తులు దూస్తు వర్గ విభేదాలు రెచ్చగొట్టడంతో రాము తల పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీ నాయకులను కలుపుకుని వెళ్లకుండా కేవలం డబ్బు విచ్చలవిడిగా వెదజల్లి గెలుద్దామని వెనిగండ్ల వర్గం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నా ప్రజల నుంచి కనీస స్పందన రావడం లేదు. దీంతో ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో రాము పడినట్లు ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా గుడివాడ నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయం అని, ఐదోసారి ఎమ్మెల్యేగా కొడాలి నాని గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ప్రజలు పేర్కొంటున్నారు.

సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కట్టాలి



పెనమకూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పెనమకూరులో కోలాహలంగా ఎమ్మెల్యే అనికుమార్ ఎన్నికల ప్రచారం

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

తోట్లవల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో సాగుతున్న సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కట్టాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కనకవల్లి, పెనమకూరు, ఐలూరు, గురివిందపల్లి, దేవరపల్లి, కళ్లంవారిపాలెం, చాగంటిపాడు గ్రామాల్లో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అడుగడుగునా ఎమ్మెల్యే కైలేకు కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ప్రచారరథంపై ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రజలకు అభివాదం చేస్తూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతోపాటు సంక్షేమ పథకాలను ప్రతిగడపకూ అందించి పేదల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. సీఎం జగనన్న ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో రానున్న కాలంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి మరింత ఊతమివ్వనుందన్నారు. అమలు సాధ్యం కాని హామీలతో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను వంచించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి పామర్రు ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, ఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి, పంచాయతీరాజ్ జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు పెనమకూరి నరసింహశర్మ, నందేటి గంగాభవాని, మరీదు వెంకటేశ్వరరావు, ఉమ్మడిశెట్టి ఉదయభాస్కర్, మర్రెడ్డి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మధుబాబు, లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాల అమలు

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

మండవల్లి: జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా అవినీతి, దళారీ వ్యవస్థలకు తావులేకుండా పారదర్శకంగా పథకాలు అమలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. మండవల్లి మండలం కొర్లపాడు, లింగాల, అల్లినగరం గ్రామాల్లో వారు ఆదివారం ప్రజా ఆశీర్వాద యాత్రలు ఆదివారం నిర్వహించారు. చెప్పిన ప్రతి పథకం చెప్పినట్టుగా అందించిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. 99 శాతం హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు డీఎన్నార్, సునీల్‌కుమార్ యాదవ్‌లను దీవించాలని అభ్యర్థించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, కొల్లాటి సత్యనారాయణ, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కుర్రేళ్ల యేసు మరియమ్మ, సర్పంచ్ జంపన వీరబాబు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి యేసోబు రాజు, కోఆప్షన్ సభ్యుడు దత్తాడ డేవిడ్, మెండా సురేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు గుడివాడ సత్యప్రసాద్ పాల్గొన్నారు.



ఆశీర్వాదయాత్రలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, పక్కన ఎమ్మెల్సీ జయమంగళ

గ్రామాల్లో సమూల మార్పులు

పమిడిముక్కల: గ్రామాల్లో సమూల మార్పులు తెచ్చిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత పేర్కొన్నారు. మండలంలోని అగినపర్రు, మామిళ్లపల్లి గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ఆదివారం సర్పంచ్‌లు కోట మణిరాజు, ఆముదాలపల్లి సుబ్రమణ్యం, ఎంపీటీసీ జుజ్జువరపు శృతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఇంటింటికీ తిరిగి ఎన్నికల మేనిఫెస్టో వివరించి ఓట్లు అభ్యర్థించారు. మరో ఐదేళ్లు సంక్షేమ పథకాలు పొందాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కినేని సతీష్, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, బొబ్బా రామారావు, కంభపు రాంబాబు పాల్గొన్నారు.



అగినపర్రు ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సోదరి అనిత

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి

కైకలూరు: వైఎస్సార్ సీపీ విజయానికి కట్టుబడి పని చేస్తామని మండవల్లి మండలం ఇంగిలిపాక లంక గ్రామ నాయకులు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణకు హామీ ఇచ్చారు. ఇటీవల ఈ గ్రామానికి చెందిన జెడ్పీటీసీ సభ్యురాలు, ఆమె భర్త బీజేపీలో చేరారు. దీంతో గ్రామంలో ప్రధాన నాయకులందరూ ఆటపాకలో ఎమెల్సీ నివాసం వద్ద ఆదివారం కలిసి కొందరు వ్యక్తులు పార్టీని వీడినా గ్రామం మొత్తం వైఎస్సార్ సీపీ వెంటే ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీలుగా దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యపురాజు గుర్రాజు, ఇంగిలిపాక లంక ఉపసర్పంచ్ ముద్దనబోయిన బ్రహ్మయ్య, నక్కా సుబ్బారావు, మోరు యువరాజు, గజ్జెల వాసు, రాము, పవన్ కుమార్, శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



ఇంగిలిపాకలంక గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

ఫైర్ సిబ్బంది స్పందనతో తప్పిన పెనుముప్పు

గుడివాడరూరల్: ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదాన్ని సకాలంలో ఫైర్ అధికారులు స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. గుడివాడ పట్టణంలోని జగన్నాథపురంలోని జెడ్పీ గెస్ట్‌హౌస్ వెనుక ప్రాంతంలో ఉన్న రెండు 21కె విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కాల్చి పారేసిన సిగరెట్ వల్ల మంటలు వ్యాప్తి చెందాయి. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు వెంటనే స్పందించి అగ్ని ప్రమాద విషయాన్ని ఫైర్ అధికారులకు తెలియజేశారు. స్పందించిన ఫైర్ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాన్స్‌ఫార్మర్లకు మంటలు వ్యాప్తి చెందకుండా అదుపు చేశారు. మంటలను అదుపు చేసిన వారిలో ఫైర్ సిబ్బంది జి.శ్రీనివాసరావు, టి.శేఖర్, వివిడి ప్రసాద్ ఉన్నారు.

• కొండలమ్మ సన్నిధిలో భక్తుల సందడి

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకునేందుకు ఆలయంలో క్యూలో భక్తులు ఆదివారం అధికసంఖ్యలో బారులు తీరారు. మహిళా భక్తులు పాలపొంగళ్లను సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి తగు ఏర్పాట్లు చేశారు.